**దేవాలయ సమయాలు :**

ప్రాతఃకాల పూజ – 06.00 -----మధ్యాహ్న హారతి – 12.00 --- 12.30 ఆలయం మూసివేయబడును

ప్రదోష పూజ --- 06.30 ---- సాయంకాల హారతి – 19.00 --- 19.30 ఆలయం మూసివేయబడును

**ఆర్జిత సేవలు**

జ్యేష్టా నక్షత్రదిన అర్చన : ప్రతీ నెలా జ్యేష్టా నక్షత్రం రోజున సమస్త స్త్రీ శక్తి గణ (శైవ, వైష్ణవ, శాక్తేయ సంప్రదాయ స్త్రీ దేవతా శక్తులు) ఆవాహన - ప్రత్యేక పూజా ద్రవ్యాలతో అర్చన చేస్తారు. జ్యేష్టా నక్షత్రం వరాహిమాత కు చాలా ప్రీతిపాత్రమైనది. అత్యంత ప్రసన్నంగా వుండే వరాహిమాతకు ఈ రోజున అర్చన జరిపించుకొని - వ్యాపారులు - ఆశ వదులుకొన్న పాత బాకీల వసూలు -ధనవృద్ధి, రాజకీయనాయకులు - పదప్రాప్తి, దీర్ఘకాలిక రోగులు- వ్యాధివిముక్తి - వంటి కోరిన కోరికలెన్నింటినో తీర్చుకొన్నారు.

శక్తి పాత్ర సాధన-అభిషేకం : శనివారం :వరాహి ఉపాసకులు శ్రీ రేగొండ స్వామి శాక్తేయ సాంప్రదాయ శక్తి పాత్ర సాధన - మూల విరాటుకు అభిషేకం ప్రత్యేక పూజా ద్రవ్యాలతో ప్రతీశనివారం చేస్తారు. అర్చనాభిషేకాలకు వరాహి మాత ప్రసన్నమై భక్తులకు ఇష్ట కామ్యార్ధ సిద్ధి కలిగిస్తుంది.

నవగ్రహ పూజ : ఆదివారం :దేవాలయంలో నవగ్రహ ఆరాధన మరియు శని గ్రహ పూజ, ప్రతీ ఆదివారం చెస్తారు. ఈ నవగ్రహ పూజ జరిపించుకొన్న భక్తులకు గ్రహదోష నివారణ జరిగి ఉద్యోగంలో పదోన్నతి, విద్యాభివృద్ధి కలుగుతాయి.

వరాహిమూల చండీహోమం : పౌర్ణమిరోజు - శ్రీ రేగొండ స్వామి ప్రతి పౌర్ణమి నాడు ప్రత్యేక పూజా ద్రవ్యాలతో - వరాహి మూలమన్త్రముతో చండీహోమం చేస్తారు. చండీహోమం చేసుకొన్న భక్తులకు దృష్టిదోష నివారణ, దుష్టప్రయోగాలనుంచి విముక్తి లభిస్తాయి.

త్రిగుణాత్మిక, సర్వశక్తిమయి అయిన శ్వేత లక్ష్మి వరాహిమాత ప్రసన్న లక్ష్మి రూపంతో రేగొండలో తన ఆదేశానుసారం రేగొండ స్వామి ద్వారా నిర్మింపబడిన దేవాలయంలో వెలసింది. సంపూర్ణ ఆంధ్రదేశంలో లక్ష్మీ వారాహిమాత ప్రధానదేవతగా పూజలందుకొనే ప్రప్రధమ ఆలయమిది. ఈ గుడిలో జరిపే ఆర్జితసేవల్లో భక్తులు విశేషంగా పాల్గొని సులభసాధ్య అయిన వరాహిమాతను ప్రసన్నం చేసుకొని తమ సర్వాభీష్టాలు నెరవేర్చుకోండి.

అమ్మవారి అనుగ్రహంతో అలౌకికశక్తులను, జ్ఞానాన్ని పొందిన-వరాహి నిత్యోపాసకులైన శ్రీ రేగొండస్వామి భక్తులకు దుష్టగ్రహ నివారణ, వ్యాధినిరోధం, అనారోగ్యాలనుంచి శీఘ్ర స్వస్తత, జాతక గ్రహదోష నివారణ, ధన ప్రాప్తి మరియు ధనవృద్ధి వంటి ఇష్ట కామ్యార్ధసిద్ధికి- స్వయంగా శ్వేత లక్ష్మి వరాహిమాత ఆర్జిత సేవలు

నిర్వహిస్తారు.

<u>ఆర్జిత సేవల ధరలు</u> :

<u>జ్యేష్టా నక్షత్ర అర్చన</u>: ఏకమాసార్చనకు 300.00 రూ. సంవత్సర వార్షిక అర్చనకు- 3000.00 రూ

<u>శక్తి పాత్ర సాధన-అభిషేకం</u> : ప్రతీ శనివారం : ఏకవార సాధన-అభిషేకానికి 200.00 రూ. వార్షిక పూజకు - 3 మాసాలకు 2000.00, 6 మాసాలకు 4000.00 రూ.

<u>నవగ్రహ పూజ</u> : ప్రతీ ఆదివారం : ఏకవార పూజకు 150.00 రూ. వార్షిక పూజకు - 3 మాసాలకు 1500.00, 6 మాసాలకు 3000.00 రూ.

<u>వరాహిమూల చండీహోమం</u> : పౌర్ణమి రోజున : ఏకమాస పౌర్ణమి పూజకు 500.00 రూ. సంవత్సర వార్షిక హోమాలకు 5500.00 రూ.

ఆర్జిత సేవల్లో పాల్గొనదలచినవారు సదరు సేవకు నిర్దేశింపబడిన సొమ్ము ఆలయ కోశాధికారికి ముందుగా పంపాలి. పూజా ద్రవ్యాలు ఆలయకర్తలు యేర్పాటు చేస్తారు. పూజా ప్రసాదం (విభూతి, పసుపు) వార్షిక పూజ చేయించుకొనేవారికి మాత్రం 3 నెలలకొకసారి పోస్ట్ లో పంప బడును.

ఎంచుకొన్న సేవకు తగ్గ ధనం మణిఆర్డర్ లేదా బాంక్ డ్రాఫ్ట్- శ్రీ డి.వేణుగోపాల్- ట్రెజరర్, శ్వేత లక్ష్మి వరాహి టెంపుల్-పేరున- శ్రీ డి.వేణుగోపాల్, ఇంటి నం 3 - 89, రేగొండ - 506384, రేగొండ మండలమ్, వరంగల్ జిల్లా(ఎపి)కు పంపాలి.

దిగువ పేర్కొన్న పర్వ దినాలలో కూడా దేవాలయంలో విశేష అర్చన, హోమాలు జరుపబడును.

1. శ్వేత లక్ష్మి వరాహిమాత విగ్రహప్రతిష్ట-ఆలయ ప్రారంభోత్సవ దినం - తెలుగు సంవత్సరాది
2. శ్రీ హనుమజ్జయంతి (మే / జూన్)
3. శ్వేత లక్ష్మి వరాహిమాత ఆషాఢనవరాత్రులు (జులై / ఆగష్ట్ )
4. శ్వేత లక్ష్మి వరాహిమాత శరన్నవరాత్రులు ( అక్టోబర్ / నవంబర్ )

ఆర్జిత సేవల సంబంధించిన మరే వివరాలకైనా భక్తులు ఈ క్రింద పేర్కొన్న వారిని సమ్ప్రదించండి.

శ్రీ పురుషోత్తమ్ గౌడ్ (రేగొండ స్వామి) - ఆలయ ప్రధానాధికారి - 09866225762

శ్రీ డి. వేణుగోపాల్ --- ఆలయ కోశధికారి ---- 09849528980